

జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభా రాజు దంపతులకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న నర్వ గ్రామస్తులు



తాడ్వాయిలో జంబి చెట్టుకు పూజ చేస్తున్న గ్రామస్తులు




అడ్లూర్ ఎల్లారెడ్డిలో దసరా సందర్భంగా కళాకారుల సాంస్కృతిక ప్రదర్శన



ఎల్లారెడ్డిలో మటన్ మార్కెట్ వద్ద సందడి



మద్నూర్‌లో ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న యజ్ఞం

# ఘనంగా దసరా సంబురాలు

- **పాలపిట్ట దర్శనం, శమీ పూజలు**
- **భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు**

నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్ 24 : దసరా సంబురాలను జిల్లా ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం వాహనాలు, ఆయుధ పూజలు చేశారు. సాయంత్రం కొత్త బట్టలు ధరించి పాలపిట్టలను దర్శించుకున్నారు. శమీ పూజలు చేశారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని పనుల్లో విజయాలు చేకూరాలని వేడుకున్నారు. గ్రామాల్లో వీడీసీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కుల సంఘాల ఆధ్వర్యంలో ప్రజలు డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి శమీ పూజలు చేశారు. బంగారంగా భావించే శమీ ఆకులను ఒకరినొకరు పంచుకొని ఆప్యాయంగా అలయ్ బలయ్‌తో శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. చెడుపై సాధించిన విజయానికి గుర్తుగా పలుచోట్ల రావణ దహనం కార్యక్రమం చేపట్టారు. ఆర్యసమాజ్ అధ్వర్యంలో యజ్ఞం చేపట్టారు. పలు గ్రామాల్లో దసరా వేడుకలను మంగళవారం నిర్వహించారు. పలు మండలాల నాయకులు స్థానిక ఎమ్మెల్యేలను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.



మాగిలో రావణ దహనం నిర్వహిస్తున్న గ్రామస్తులు



గిర్ని తండాలో శమీ చెట్టుకు పూజలు



ఎల్లారెడ్డి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ చేస్తున్న సీఐ శ్రీనివాస్, ఎస్సై గణేశ్



ఎల్లారెడ్డిలో పోలీసుల వాహనపూజ

# ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకోవడం సరికాదు

**టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు భూమయ్య**



విలేకరులతో మాట్లాడుతున్న టీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు

డోంగ్లీ, అక్టోబర్ 24: బీఆర్ఎస్ జుక్కల్ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్‌షిండే ఎన్నికల ప్రచారాన్ని బిచ్కుందలో కొందరు దళితులు అడ్డుకోవడం సరికాదని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు భూమయ్య అన్నారు. బిచ్కుందలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు రోజుల క్రితం షిండే ప్రచారాన్ని కొందరు అడ్డుకున్నారని అన్నారు. అది ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. మాదిగలను ఎవరైనా కించపరిస్తే ఊరుకోమని, మాదిగలకు టీఎస్ ఎమ్మార్పీఎస్ అండగా నిలుస్తుందని అన్నారు. ఇతర పార్టీల వారు మాదిగలను అడ్డుపెట్టుకొని ఎన్నికల ప్రచారం చేయకుండా చూస్తున్నారని, కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. సమావేశంలో జుక్కల్ నియోజకవర్గ ఇన్‌చార్జి యాదవ్, బిచ్కుంద మండల అధ్యక్షుడు గుడ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్‌లో బతుకమ్మ సంబురాలు




సదాశివనగర్, అక్టోబర్ 24: బతుకమ్మ పండుగను గల్ఫ్ తెలంగాణ ఫోరం(జీటీఎఫ్) ఆధ్వర్యంలో దుబాయ్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జీటీఎఫ్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సంబురాల్లో మై విలేజ్ షో గంగవ్వ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. జీటీఎఫ్ ప్రతినిధులు యుజువేందర్, వెంకటేశ్, జగన్, రాజేశ్వర్, సురేశ్, సూఫియాన్ తదితరులు పాల్గొన్నారు.

## శుద్ధ జలాన్ని సేవించాలి



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ నాగేశ్వర్‌రావు

ఎల్లారెడ్డి, అక్టోబర్ 24: కలుషితమైన నీటితో ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయని, శుద్ధమైన నీటిని తాగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎల్లారెడ్డి శ్రీ వేంకటేశ్వర సూపర్ స్పెషాలిటీ దవాఖాన వైద్యుడు నాగేశ్వర్‌రావు సలహానిచ్చారు. మండలంలోని వెంకటాపూర్‌లో సొంత డబ్బులు రూ.రెండు లక్షల 50వేలు వెచ్చించి ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్‌ను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వర్‌రావును సర్పంచ్ గౌలపల్లి సురేఖా మల్లేశ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జక్కుల శివప్రసాద్, వెల్లుట్ల నాయకుడు గణపతి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు సన్మానం

నిజాంసాగర్, అక్టోబర్ 24: మండలంలోని అచ్చంపేట గ్రామానికి చెందిన వీఆర్‌ఏలు బందర్ శ్రీను, చెన్నబోయిన రాంచందర్, వల్లూర్ గంగారాం ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులుగా చేరి బదిలీపై వెళ్లారు. వారు పలు జిల్లాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడ్డారు. వీఆర్‌ఏలుగా పనిచేసిన సమయంలో గ్రామంలో అందరితో కలుపుగోలుగా ఉంటూ సేవలు అందించారని కొనియాడుతూ.. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అనుసూయ, ఎంపీటీసీ సభ్యురాలు సుజాతతోపాటు గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, రమేశ్, గౌరయ్య, ప్రవీణ్, సురేశ్, సుభాష్, శ్రీనివాస్, దాచ కిషన్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్ల ప్రారంభం



హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న వెంకటాపూర్ సర్పంచ్ సురేఖ

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 24: మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైట్లను సర్పంచ్ గౌలపల్లి సురేఖ మంగళవారం ప్రారంభించారు. జడ్పీటీసీ నిధులు రూ.లక్షతో గ్రామంలోని హనుమాన్ ఆలయ చౌరస్తా వద్ద లైట్లను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివ, స్థానిక నాయకుడు గౌలపల్లి మల్లేశ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు సురేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.